
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం, మే 2 2025 www.prajajyothinews.com పేజీలు :10

## గాంధీజీ లో రికార్డు స్థాయి ఉత్తీర్ణత 100% పాస్

- మండల మొదటి, రెండవ ర్యాంకర్ల ను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- విద్యార్థుల్లో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలి
- గాంధీజీ విద్యాసంస్థలను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





# అక్రమంగా...
# చెరువు మట్టి తరలింపు

- అనుమతులు లేకుండానే తవ్వకాలు
- కన్నెత్తిచూడని ఇరిగేషన్ అధికారులు

చౌటుప్పల్ మే1 ( ప్రజా జ్యోతి ) : మండలంలోని దేవలమ్మ నాగారం చెరువు మట్టిని అక్రమార్కులు దర్జాగా తవ్వి తరలిస్తున్నారు. ఈ ప్రాంతాల పరిధిలో మట్టికి మంచి గిరాకీ ఉండడంతో రేయింబవళ్లు అక్రమంగా తవ్వేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జేసిబి ల సాయంతో మట్టిని తవ్వి తిప్పర్ల ద్వారా చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం మండలంలోని పలు ఇటుక బట్టీలకు బేరాలు కుదుర్చుకొని ఇక్కడి మట్టిని తవ్వి తరలించేస్తున్నారు. దూరాన్ని బట్టి టిప్పర్లకు మట్టి రూ. పది వేల నుంచి రూ. పదిహేను వేలు వరకు విక్రయిస్తూరు.

**- అనుమతులు లేకుండానే తవ్వకాలు :**

వాల్టా చట్టం ప్రకారం సొంత భూముల్లోనైనా.. ప్రభుత్వ భూముల్లోనైనా మట్టి తీయాలంటే ముందుగా తాహసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలి. చెరువుకుంటల్లో మట్టిని తీయాలంటే ఇరిగేషన్ ఇంజనీర్లు తహసిల్దార్ అనుమతులు తీసుకోవాలి. కానీ ఇవేమీ లేకుండా వోల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, భూగర్భ గనుల శాఖ అధికారులు స్పందించి చెరువులలో మట్టి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యం తరలింపుకు ఎక్కువ సంఖ్యలో
# లారీలు పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎల్లారెడ్డిగూడెం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



## నర్సరీల ద్వారా రైతులకు, ఇంటి యజమానులకు ఇచ్చే మొక్కలు ఉపయోగపడే విధంగా ఉండాలి



**పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి పనులతో పాటు, ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి): పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి పనులతో పాటు, ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ఉపాధి

# ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే




**కోదాడటౌన్, మే 01 (ప్రజా జ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ లోని అన్ని శాఖల బ్యాంక్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో మే డే శు భాకాంక్షలు తెలిపేలా ఫ్లెక్సీ బ్యానర్ ను ప్రదర్శిస్తూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఖమ్మం క్రాస్ రోడ్ వరకు ద్విచక్ర వాహనం పై ర్యాలీ తీశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని పలువురు ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. వెంకటరత్నం, చిట్టిబాబు,దాసు,షరీఫ్, చిట్టి బాబు, పవన్ శర్మ,నందన్ రెడ్డి, ఉమా మహేష్, రాము,వెంకట్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం

**- వంటిపులి గోపయ్య అన్నపూర్ణమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం**



**కోదాడ టౌన్ ,మే 01 (ప్రజా జ్యోతి):** మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వంటిపులి గోపయ్య అన్నపూర్ణ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీ యమని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం కోదాడ పట్టణం లోని మార్కెట్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మండుటెం డలో వెళ్లే బాటసారులకు గోపయ్య అన్నపూర్ణమ్మల కుమారుడు వంటిపులి వెంకటేష్ తో కలిసి తాగునీటిని అందించి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎంతో ఖర్చుపెట్టి ఎవరూ చేయని విధంగా ఏడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వంటి పులి గోపయ్య అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వంటిపులి ప్రేమ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో కంపాటి శ్రీను, కాంపాటి పుల్లయ్య సంజీవ్ పాల్గొన్నారు.

# రుద్ర స్కిన్ ఆసుపత్రి ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమోద్దిన్



**భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణం లో ని 30వ వార్డు,పహాడి నగర్ లో నూతనంగా,నెలకొల్పిన శ్రీ రుద్ర చర్మ ఆసుపత్రి ప్రారంభోత్సవం,లో పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన 30వ వార్డు,కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాడినగర్ లో ఉన్న సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రి నెలకొల్పడం శుభ పరిణామామని అన్నారు.అదే విధంగా,ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగకూడ దని సామాన్య,పేద వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాల ని,అన్నారు అలాగే డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణం లో కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో అన్ని సకల సౌకర్యాలతో ఆధునాత నమైన, టెక్నాలజీ తో రోగులకు ,నాణ్యమైన వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ఆసుపత్రి ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.దీనిని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు వినియోగించు కోవాలని తెలిపారు.ఆసుపత్రి ప్రారంభోత్సవం లో భువనగిరి పట్టణ,బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు సయ్యద్ ఆమెర్,ఉదయగిరి ఆకాష్ ,ఆసుపత్రి ల్యాబ్ నిర్వా హకులు,ఎండీ అయాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ఐ ఎన్ టి యు సి కృషి చేస్తుంది

**- ఐఎన్టి యుసి ప్రాంతీయ అధ్యక్షులు పారా సీతయ్య**
**- ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కు కదం తొక్కిన ఐఎన్టియుసి కార్మిక సంఘాలు**






**కోదాడ టౌన్ ,మే 1 (ప్రజా జ్యోతి):** కార్మికులకు అండ ఐ ఎన్ టి యు సి జండా అని ఆ సంఘం కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు.గురువారం కోదాడ పట్టణంలో వందలాదిమంది కార్మికులతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన భారీ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం పని గంటలు శ్రమకు తగిన వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం ఐ ఎన్ టి యు సి కృషితో అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని కార్మికులు ఐక్యంగా ఉండి ఐఎన్ టియు సి నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ డివిజన్లో లో ఐ ఎన్ టి యు సి అనుబంధ కార్మిక యూనియన్లకు కార్యాలయ భవనాలతో పాటు, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామన్నారు. కాగా పట్టణంలో ఐ ఎన్ టి యు సి జండాలతో వందలాది మంది కార్మికులతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటి పులి వెంకటేష్, లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు , పాలూరి సత్యనారాయ ణ సైదా నాయక్, ఐఎన్టియూసీ నాయకులు శ్రీను, మిల్లు డ్రైవర్ లు, పెయింటర్లు, బైక్ మెకానిక్ లు , గుమస్తా లు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా మొహమ్మద్ గౌస్ పాషా

**- స్వాగతం పలికిన బార్ అసోసియేషన్**



**తుంగతుర్తి, మే 1,(ప్రజా జ్యోతి):**తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా మహమ్మద్ చాంద్ పాషా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కం స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సికింద్రాబాద్ లో పనిచేసి బదిలీపై తుంగతుర్తి కి వచ్చారు. ఇక్కడ గతంలో పనిచేసిన జడ్జి సూర్యాపేటకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తన శక్తి మేర కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు చట్టబద్ధమైన పాలన చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టిన జడ్జి మొహమ్మద్ గౌస్ భాషా కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్, వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పర్వీన్,జాయింట్ సెక్రెటరీ మల్లెపాక రవికుమార్,ట్రెజరర్ సతీష్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రతాప్, సీనియర్ న్యాయవాది కుమారస్వామి, హరిచరణ్, చంద్రబోలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుంది

**- నాంపల్లి లో ఘనంగా మేడే వేడుకలు**



**నాంపల్లి, మే,01(ప్రజాజ్యోతి):** పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని, దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదామని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారీ ర్యాలీ జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందన్నారు.సిఐటియు సిపిఎం నిరంతరం కార్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని, భూమి, భుక్తీ విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు. హమాలి అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆశ అంగన్వాడి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని విఓఎ మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం, సిఐటియు, నాయకులు సిపిఎం మండల కమిటీ సభ్యులు వాషిపాక మల్లింగం, లక్ష్మయ్య ,రాములు గోవిందరాజు,తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్(సిఐటియు )మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ , ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్, అశోక్, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పూల శివ, గోపాల్, యాదయ్య, సిఐటియు వివిధ రంగాల కార్మికులు నాంపల్లి శ్రీనివాస్ ఆంజనేయులు డ్యూటీ నరసింహ కాంసెట్టి శ్రీకాంత్ పురుషోత్తం మరియమ్మ,వెంకటయ్య ఎల్లయ్య, అరుణమ్మ కుశయ్య కృష్ణ శ్రీశైలం వెంకటయ్య లక్ష్మయ్య, ఎల్లయ్య ఎల్లమ్మ నరేష్, నిరంజన్, తేజ, ఈరమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామావత్ కవిత, సునీత లలిత కవిత సైదమ్మ రేణుక, తదితరులు పాల్గొన్నారూ.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ 15వ వార్డ్ కి చెందిన అవధూత ఉపేందర్,వాళ్ళ తమ్ముడు మధు అనారో గ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తువుల,సాయికిరణ్ 4.000/రూ,ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వారి కుటుం బానికి అన్నివిధాలుగా అండగా, ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మే డే కార్మికుల పోరాట స్ఫూర్తి కి చిహ్నం

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు భట్టుపల్లి అనురాధ**



**భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి)** మేడే కార్మికుల పోరాట స్ఫూర్తి కిచిహ్నం అని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం రోజున భువనగిరి పట్టణంలో ఘనంగా అతర్జాతీయ మేడే దినోత్సవం నిర్వహించడం జరిగింది. సింగన్నగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ, హన్మాన్ వాడ పట్టణంలోని సిపిఎం జెండా లను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టుపల్లి అనురాధ,మాట్లాడుతూ అమెరికాలోని1886లోఅమెరికాలో చికాగో నగరం మార్కెట్ లో 8 గంటల పని కోసం ఆందోళన చేస్తున్నసమయంలో పెట్టు బడిదారుల పక్షమైన పోలీసులు,కార్మికులపై కాల్పులు జరిపి అనేకమంది ప్రాణాలు,త్యాగాలు ,చేసి 8 గంటల పని దినాన్ని సాధించుకున్నారని తెలియ జేశారు.ఆనాటి మేడే స్ఫూర్తికి విరుద్ధంగా నేడు మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం,చేస్తూ కార్మికులు పోరాడి సాధిం చుకున్న,29 చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడులను గా మార్చిం దని 8 గంటల పని స్థానంలో 12 గంటల పనిని ప్రవేశ పెట్టిందని మోదీ, విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలో సింగన్నగూడెం హౌసింగ్ బోర్డ్ ఎల్బీనగర్ తారకరామనగర్ అర్బన్, కాలనీహనుమాన్ వాడలో జెండాలు ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు గంధమల్ల,మాతయ్య,కల్లూరి నాగమణి కమిటీ సభ్యులు చింతల శివ,కొత్త లలి, తచింతల సత్యనా రాయ ఐమద్ది నరసింహ,బేర సంజీవ లింగమూర్,తికోటగిరి బ్రహ్మబట్టి,పెల్లి నవీన్ అంజయ్,కొత్త లక్ష్మయ్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.



**కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):** నిత్యజీవితం లో శ్రమించే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను అమలు చేస్తున్నాయని, వాటి గురించి కార్మికులు అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం కోదాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికుల పని గంటలు, వేతనాలు వంటి అంశాలపై పలు చట్టాలు ఉన్నాయన్నారు. కార్మిక చట్టాల గురించి అవగాహన పెంచుకొని తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోడూరు వెంకటేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వర్లు, చలం, హుస్సేన్, ధనలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు వేజెల్ల రంగారావు, గట్ల నరసింహారావు, రాజన్న, మందా వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, గోవర్ధన్, కోర్టు సిబ్బంది పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ

**-కార్మిక వ్యతిరేక విధానాలపై మోదీ ప్రభుత్వాన్ని నిలదీసిన సిఐటియు**

**--కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

**- ర్యాలీగా వెళుతున్న సిఐటియు నాయకులు, కార్యకర్తలు**




**ఆలేరు, మే 1 (ప్రజాజ్యోతి):** 139వ మే డే పురస్కరించుకొని గురువారం ఆలేరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా పనిచేస్తోందని విమర్శించారు. గత పన్నెండు ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. 8 గంటల పని వ్యవస్థను తొలగించి 12 గంటలు పని చేసేలా మార్పులు చేసినట్లు తెలిపారు. చికాగో అమరవీరుల స్ఫూర్తిని తలచుకుంటూ, కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో కార్మిక వేతనాలను పెంచే విషయంలో కేంద్రం దృష్టి పెట్టకపోవడం గమనార్హమన్నారు.నాలుగు లేబర్ కోడ్‌లను నిరసిస్తూ మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. మొరిగాడి రమేష్ అధ్యక్షతనదుర్గమ్మ గుడి నుండి కాటమయ్య బస్తి వరకు నిర్వహించిన ర్యాలీలో అంగన్వాడి, హమాలీ, పంచాయతీ, మిషన్ భగీరథ, భవన నిర్మాణ, కంపెనీల కార్మికులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎంఏ ఇక్బాల్ దూపటీ వెంకటేష్, సంఘీ రాజు, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి చంద్రశేఖర్, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, సాటిక అనురాధ, మోరీగాడి శారద, అంగిరేకుల సత్యం, గోపాల జగన్, సిరబోయిన రాంనర్సయ్య, దూడల శ్రీధర్, సంపత్, చింతల నాగరాజు, మద్దెల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంతపురిలో పాడి ఆవు మృతి

**- మృతి చెందిన పాడియాకు వద్ద రైతు వెంకులు**



**ఆలేరు, మే 1 (ప్రజాజ్యోతి)**:ఆలేరు మండలం మంతపురి గ్రామంలో పాడి ఆవు మృతి చెందిన ఘటన రైతు కుటుంబాన్ని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన రైతు పల్లె వెంకులు తన పాడి ఆవును షెడ్‌లో కట్టివేసిన సమయంలో ఆ పశువు అకస్మాత్తుగా మృతి చెందింది. జీవనోపాధిగా పాడి పశుపాలనపై ఆధారపడి ఉన్న వెంకులు ఆవు మృతి చెందడంతో పాడి రైతు దిక్కుతోచని స్థితిలో పడిపోయాడు. ఆవు విలువ సుమారు లక్ష రూపాయల వరకూ ఉంటుందని వెంకులు తెలిపారు. పాడి పశువులపై బీమా అందుబాటులో ఉండి ఉంటే తాము కొంతమేర ఉపశమనం పొందేవాళ్లమని తెలిపారు. ప్రభుత్వం తనలాంటి చిన్న రైతులను ఆదుకోవాలని, తక్షణ ఆర్థిక సహాయం అందించాలని జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. పశువుల కోసం బీమా సదుపాయాన్ని మరింత బలోపేతం చేయాలని, ఇటువంటి ఘటనల్లో రైతులకు భరోసా కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## టి యు డబ్ల్యు జే 143 జిల్లా కార్యదర్శి గా మూడ వేణు



**నల్గొండ మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ లో టీఎన్జీవో భవన్లో బుధవారం జరిగిన టి యు డబ్ల్యు జే 143 (తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్) జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ జిల్లా కార్యవర్గంలో నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల కు చెందిన సీనియర్ జర్నలిస్టు మూడ వేణు ను ఆ సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, జాతీయ నాయకులు అవ్వారి భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ది కోదాడ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- విద్యుత్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా పెద్ది శేషగిరిరావు**



**కోదాడ టౌన్, మే01 (ప్రజా జ్యోతి):** ది కోదాడ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఆ సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించి పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో 2025 నూతన కార్యవర్గ అధ్యక్షులుగా పెద్ది శేషగిరిరావు, ఉపాధ్యక్షులుగా అబ్దుల్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా చకిలం వెంకటేశ్వరరావు తో పాటు తదితర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఐదు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని విద్యుత్ వర్కర్లు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

## పాలవరపు లక్ష్మీనరసియ సేవలు మరువలేనివి

**- ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు**



**తుంగతుర్తి, మే 1,(ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాలవరపు లక్ష్మి నరసయ్య చేసిన సేవలు మరువలేనివని ప్రముఖ పారిశ్రామిక వేత్త సంకినేని కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బంకులో పాలవరపు లక్ష్మి నరసయ్య 93వ జయంతి వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ ఆవరణంలో మొక్కలు నాటి వినియోగదారులను, మండల జర్నలిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ... ఇటుకులపాడు గ్రామంలో మొదటి సర్పంచ్ గా పాలవరపు లక్ష్మీ నరసయ్య రాణించి నకిరేకల్ కేంద్రంలో వాసవి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులను విద్యలో రాణించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. అనంతరం ఆయన కుమారులు పాలవరపు సంఘమిత్ర, ఆజాద్ ,పలవరపు సంతోష్ మాట్లా డుతూ... అనునిత్యం పేద ప్రజల కోసం తపించే వ్యక్తి మా నాన్న అని అన్నారు. తుంగతుర్తి లో బంకు స్థాపించి 40 సంవత్సరాలు గా వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించినట్లు గుర్తు చేశారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో రకమైన సేవలు పేద ప్రజలకు అందించాలని కోరారు. వినియోగదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్, ఈగ లక్ష్మయ్య, తాటికొండ సీతయ్య, గోపారపు సత్యనారాయణ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, సిపిఎం ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎర్ర హరికృష్ణ, గుజ్జ భాస్కర్ వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారం



**తుంగతుర్తి, మే 1,(ప్రజా జ్యోతి):** మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారంగా మారుతుందని గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులో మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అందరిలో ఆలోచనలు రేకెత్తిస్తున్నారు.యువత చెడు అలవాట్లకు బానిసై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.మద్యపానం, ధూమపానం, డ్రగ్స్ వినియోగాల వల్ల కలిగే అనర్థాలను ఆకట్టుకునే వేషధారణలో మైక్ ద్వారా చెబుతూ కరపత్రాలు పంచుతూ తిరిగారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల తన స్నేహితున్ని కోల్పోయానని అలాంటి పరిస్థితి మరొకరికి రాకుండా సమాజ సేవలో భాగంగా సెలవు దినాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పాడి రైతుల సంఘ రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులకు సన్మానం

**- మంగ నరసింహులు సన్మానిస్తున్న పుట్ట మల్లేష్ గౌడ్**



**ఆలేరు, మే 1 (ప్రజా జ్యోతి):**ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల పాడి రైతుల సంఘ రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నికైన మంగ నర్సింహులుకు బి ఆర్ ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ మాట్లాడుతూ పలువురు కార్మిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న మంగ నర్సింహులు, రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నేతగా గుర్తింపు పొందారన్నారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలుపుతూ ఆయన మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కొలుపుల హరినాద్ ముదిరాజ్, మాజీ ఆర్టీఏ సభ్యుడు పంతం కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ గుప్తా, మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూతటి అంజన్ కుమార్ పాల్గొన్నారు.

## జె ఎం జె పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

**- క్రీడల శిబిరాన్ని ప్రారంభిస్తున్న పిఈటి నాగయ్య**



**ఆలేరు, మే 1 (ప్రజాజ్యోతి):**స్థానిక జె ఎం జె పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం గురువారం ప్రారంభమయ్యాయి. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ సందీప్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరాన్ని ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా పూల నాగయ్య మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించడమే కాక, శారీరక ఆరోగ్యం,ా మాజిక పరిపక్వతకు దోహదపడతాయి. దీని ద్వారా భవిష్యత్తులో ద్యోగావకాశాలు మెరుగవుతాయి. మంచి పౌరులుగా ఎదగడానికి క్రీడలు ముఖ్య భూమిక వహిస్తాయి అన్నారు.ఈ శిక్షణ శిబిరం మే ఒకటి నుండి ముప్పయి ఒకటి వరకు ప్రతిరోజు ఉదయం ఐదు నుండి ఏడు గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు నుండి ఆరు గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందులో కబాడీ, వాలీబాల్, బాస్కెట్బాల్, క్రికెట్ వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమ ంలో వ్యాయామ ఉపాధ్యాయులు పూల చంద్రకుమార్, సుశాంత్, విజయ్, ఉపాధ్యాయులు రమేష్, సరిత, క్లబ్ సభ్యులు అనిల్ కుమార్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం పూల నాగయ్యను క్రీడాకారుల తరపున ఘనంగా సత్కరించారు.

# గాంధీజీ లో రికార్డు స్థాయి ఉత్తీర్ణత 100% పాస్

**- మండల మొదటి, రెండవ ర్యాంకర్ల ను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**- విద్యార్థుల్లో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలి**

**- గాంధీజీ విద్యాసంస్థలను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**నాంపల్లి, మే ,01(ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి వరికుప్పల విగ్నేష్ 549/600 మండల మొదటి ర్యాంక్ సాధించాడు. గురువారం నాడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయం నందు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన చల్లవాని కుంట చెందిన అబ్బాయి 549 మార్కులతో మండల మొదటి ర్యాంకును సాధించడం గర్వకారణమని, అబ్బాయి కి విద్యను అందించిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నానని తెలిపారు. మండల స్థాయి పాఠశాలల్లో గాంధీజీ పాఠశాల మొదటి, రెండవ మండల ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మట్టిలో మాణిక్యాలై పది లో మెరిసారని అన్నారు. నాంపల్లి గాంధీజీ పాఠశాల విద్యార్థులు రికార్డు స్థాయిలో 100% పాస్ కావడంతో పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలన్నారు.రెండవ ర్యాంకు జాల కావ్య 543/600 ప్రభంజనం సృష్టించారు. అలాగే మేకల ధనలక్ష్మి 537/600, నరెడ్డి వైష్ణవి 537/600 ,బెల్లి వర్షిత్ 532/600, షేక్ తబుసం 531/600, అమరావరపు వరుణ్ తేజ్ 526/600 మార్కులతో ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, వెంకటేశ్వర్లు, పులిపాటి రాధిక, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేడే స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలి:

**- సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**

**-జండా ఆవిష్కరిస్తున్న ధూపాటి వెంకటేష్**



**ఆలేరు, మే 1 (ప్రజా జ్యోతి)**: దేశంలో కార్మిక, కర్షక, ప్రజలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఎం ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆలేరు మండలంలోని శర్బనపురం, గొలనుకొండ గ్రామాల్లో గురువారం రోజున మేడే సందర్భంగా జండావిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. ఎనిమిది గంటల పని సమయాన్ని పన్నెండు గంటలకు పెంచడం ద్వారా కార్మికులపై తీవ్రమైన భారం మోపుతోందని అన్నారు. పని అవకాశాలు తగ్గడంతో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉద్యోగ అవకాశాలు సరిగా లేక పోవడం వల్ల కార్మికులు దుస్థితిలో ఉన్నారని తెలిపారు. సమ్మె చేయడం, పోరాడడం, ప్రశ్నించడం వంటి హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రలు బీజేపీ చేస్తున్నదని విమర్శించారు.పేదల పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కార్పొరేట్లకు లాభదాయకమైన విధానాలే అమలు చేస్తోందని, దేశంలో యాభై శాతం మందికి మూడు శాతం సంపద కూడా లేదన్న వాస్తవాన్ని గుర్తు చేశారు. మూడు నల్ల చట్టాల ద్వారా రైతులను కూలీలుగా మార్చే కుట్రకు పాల్పడి, ఉద్యమాల దెబ్బకు వెనక్కి తగ్గిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధుల కొరత చూపుతూ, దాన్ని కూడా నెమ్మదిగా రద్దు చేసే దిశగా కేంద్రం కదులుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడుపూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితుల్లో ప్రజలు బతుకుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు, కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాలని, మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్య, రాజయ్య, సంగీరాజు, మధ్యబోయిన ఉప్పలయ్య, కారే రాజు, మాజీ సర్పంచ్ నరసయ్య, గడ్డమీద నరేష్, బుగ్గ ఎర్రయ్య, బోడ హనుమంతు, సంఘీ ఉపేంద్ర, బాకీ సంపూర్ణ, మాటూరు మంగ, బద్దం ముత్తిరెడ్డి, రామచర్ల సిద్ధులు, సూదగాని నరేందర్, మల్లేష్, అంగడి శ్రీను, జహంగీర్, యాదగిరి, అశోక్, శ్రీను, బాబు, శ్రీమాన్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం

**ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి లేని ఎడల ఆమరణ నిరాహార దీక్షకు చేస్తా తెలంగాణ ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు ఆనగంటి కృష్ణ**

**మునుగోడు ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి )** మునుగోడు మండల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షులు ఆనగంటికృష్ణ కోరారు బెస్తవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల త్వరలోఅమర నిరాహార దీక్ష చేస్తామని వారు అన్నారుగత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నఉద్యమకారులను పట్టించుకోలేదు గౌరవించే లేదు ఎన్నో అవమానాలు పడ్డారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు కేసుల పాలై ఎంతో ఇబ్బందుల గురయ్యారు తెలంగాణ ఉద్యమం సమయంలో తమ ప్రాణాలు లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమ కోసం ఎంతో పోరాటం చేశామని అన్నారు ఇప్పుడు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో 250 గజాల స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఆమారా నిరాహార దీక్ష చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారన్నారు



# జై భీమ్ జై సవిధాన్ నినాదాలతో మహిళా కాంగ్రెస్ ఆందోళన: కేంద్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డ సునీత రావు




**- అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ మహిళ నాయకురాలు**

**ఆలేరు, మే 1 (ప్రజాజ్యోతి):** జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు, కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఆలేరు పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా మోడీ విధానాలను నిరసిస్తూ ఎస్‌బిహెచ్ బ్యాంక్ సమీపంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో ఎల్పీజీ గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందుకు ఖాళీ సిలిండర్లతో, కూరగాయలతో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వ శర్మ మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన తక్షణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని అవమానిస్తే ఊరుకునేది లేదు అన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. జై బాబు, జై భీమ్, జై సవిధాన్ నినాదాలతో ర్యాలీ నిర్వహించి, జిల్లా కాంగ్రెస్ భవనానికి చేరుకున్నారు.తరువాత జిల్లా మహిళా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం కల్పించాలంటూ పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులకు బూత్ స్థాయిలో నియామక పత్రాలు పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టవేని, సెక్రటరీలు దివ్య, పావని, జిల్లా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, మండల, టౌన్, మున్సిపల్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల, కర్షకుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి



**- మండల వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు**

**తుంగతుర్తి, మే 1,(ప్రజా జ్యోతి):** కార్మికుల, కర్షకుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలనీ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారామ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలకు హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు .మెయిన్ రోడ్డుపై ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులంతా ఐక్యమై తాము సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మే ఒకటో తేదీన కార్మికుల పండుగగా అన్ని గ్రామాలలో మేడేను జరుపుకుంటారని అన్నారు. ఆనాడు పని గంటలు తగ్గించాలని ఎంతోమంది రక్తాన్ని చిందించారని అన్నారు ఆ పోరాట పటిమతో కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై మే డేస్ఫూర్తితో కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. నాడు పనిగంటలు తగ్గించాలి, శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటే పెట్టుబడిదారీ కింద పనిచేసే పోలీసు మూకలు కార్మికులపై అమానుషంగా కాలుపులు జరపడం ద్వారా నలుగురు కార్మికులు మృతి చెందారని వారి రక్తం లో నుండి తడిసిన జెండానే ఎర్రజెండాగా ఈనాడు పెట్టుబడిదారీ వ్యవస్థకు కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ దోపిడీ లేని రాజ్యాన్ని కార్మిక రాజ్యాన్ని నిర్మించాలని అన్నారు. లక్ష్యంతో మేడే స్ఫూర్తితో ఈ మేడే నిర్వహించుకొని రాబోయే కాలంలో కార్మికులంతా ఐక్యమై పోరాటాలు కొనసాగిస్తారని అన్నారు. ఈ మేరకు సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఆటో యూనియన్ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు కోట రామస్వామి,పాల్వాయి పున్నయ్య, నరసయ్య,మల్లెపాక లక్ష్మయ్య,బానోతు సతీష్ తో పాటు సిపిఎం పార్టీ నాయకులు తాటి విజయమ్మ, ఓరుగంటి అంతయ్య, గడ్డం ఎల్లయ్య, ఉప్పుల సోమయ్య, గుడిపాటి వెంకయ్య, ముత్తయ్య, యాదగిరి, మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య, శేఖర్, లింగయ్య, అబ్బాస్,వెంకన్న, శివ, రైస్ మిల్ యూనియన్ అధ్యక్షుడు వెంకన్న మరియు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# హత సాక్షి పాస్టర్ పగడాల ప్రవీణ్ జ్ఞాపకార్ధ ప్రార్ధన సమావేశం సూర్యాపేట

**- టి.పి.సి.సి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి**

**- తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్**

**- ఏ.ఐ.సి.సి జాతీయ నాయకులు రెవ.డా.జాన్ బెన్నీ లింగం**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి)**:సూర్యాపేట పట్టణ కేంద్రం శాంతినగర్ నందు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్ద ప్రత్యేక ప్రార్ధన సమావేశం ఘనగా నిర్వహించి వెయ్యి మంది కి అన్నా దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులు బిషప్ జాషువా మండపల్లి హైదరాబాద్,అల్లం ప్రభాకర్ రెడ్డి టి.పి.సి.సి రాష్ట్ర అధికార ప్రతినిధి,ఏ.ఐ.సి.సి జాతీయ అధ్యక్షులు రెవ.జాన్ బెన్నీ లింగం,సి.సి.టి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోకల అశోక్,యు.ఐసీ.జె ఏ సి జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ లు పాల్గొని ప్రశాంగించారు,వారు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని సంతాపం తెలుపుతూ మంచి వక్తను సమాజం కోల్పోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కె.వి.పి.యస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి,సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ గడ్డం డేవిడ్ రాజు,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. గాబ్రియేల్,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ.డా.జలగం జేమ్స్,కోదాడ అధ్యక్షులు రెవ.డా.వి.యెషయ గా,తుంగతుర్తి అధ్యక్షులు రెవ.బాకీ పరంజ్యోతి,హుజూర్నగర్ చైర్మన్ రెవ.తలకప్పల సుధాకర్,పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ.బాబు రావు,రెవ.ధరవత్ లాకునాయక్, బ్రదర్ బొజ్జ ప్రశాంత్,రెవ.ఎర్పుల క్రిస్టోఫర్,సుందర్ రావు,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలేర్ జె సి జె కోర్టు జడ్జి గా అజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**ఆలేరు, మే 1 (ప్రజాజ్యోతి):** ఆలేర్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గా ఆర్ అజయ్ కుమార్ గురువారం నాడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కోర్టు నుంచి బదిలీపై వచ్చిన ఆయన గురువారం ఆలేరు న్యాయస్థానంలో విధులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలేర్ బార్ అసోసియేషన్ తరపున న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు, న్యాయవాదులు జూకంటి రవీందర్, తుంగ హరికృష్ణ, ఎండి చాంద్ పాషా, రావుల రవీందర్, ఫారునది రవికుమార్, రాజశేఖర్, వంగరి శివకుమార్, బీమగని శ్రీనివాసులు, కె వి ప్రసాద్, రాజు, సిద్దులు తదితరులు అజయ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

# రాహుల్ గాంధీ కృషితోనే ఈరోజు దేశం మొత్తం కుల గణన మాజీ కౌన్సిలర్ లయీాక్ అహ్మద్



**భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి)** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం,దిగి వచ్చి,దేశవ్యాప్తంగా కుల గణన చేయడానికి నిర్ణయిం చడం హర్షించదగ్గ విషయమని మాజీ,కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ,లయిక్ అహ్మద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ,ప్రతిపక్ష నేతగా తెలంగాణలో,ఏ విధంగా అయితే కుల గణన జరిగిందో దేశవ్యాప్తంగా కులగన్న జరగాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం వల్ల ఈరోజు దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలో కులగనన పూర్తిచేసుకుని కేంద్రానికి పంపించడం తెలంగాణ,రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్పతనమని తెలంగాణ,రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ చెప్పడం తెలంగాణకు గర్వ కారణమని అన్నారు.అదే విధంగా దేశవ్యాప్త కుల గణన తొందరగా పూర్తి చేయాలని కోరారు.

# ఆలేరు బస్‌స్టాండ్ వద్ద మేడే వేడుకలు

**కార్మికుల హక్కుల కోసం శ్రద్ధాజలి**

**బస్టాండ్ సమీపంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న సిపిఐ నాయకులు**





**ఆలేరు, మే 1 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలు ఆలేరు బస్‌స్టాండ్ సమీపంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, అమెరికాలోని శికాగో నగరంలో కార్మికులు పద్దెనిమిది గంటల కూలీ శ్రమను వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని దినం కోసం నడిపిన పోరాటాలను స్మరించుకున్నారు. వారి బలిదానాల వల్లే నేటి కార్మికులు న్యాయమైన పని గంటలతో జీవించగలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. సామ్రాజ్యవాద శక్తులను గడగడలాడించిన అట్టి పోరాటాల స్ఫూర్తిని ఈనాటి యువతరం ఆకలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చౌడబోయిన కనకయ్య, పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, చౌడబోయిన పరశురాములు, తెడ్డు ఆంజనేయులు, రాజు, గిరబోయిన స్వామి, యాట ఉపేందర్, ధారవోదయ, పల్లె శీను, బొడ్డు ఆంజనేయులు, సరళ, పూలమ్మ, నాగమణి, నీలమ్మ, కోర్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల చైతన్య స్ఫూర్తి ఎం సి పి ఐ యూ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):**పోరాటాల చైతన్య స్ఫూర్తి ఎం సిపిఐ యూ పార్టీ అని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న,జిల్లా కార్యదర్శి ఎస్.కె నజీర్ తెలిపారు.గురువారం మే డే సందర్భంగా పలువురు యువకులు ఎం సిపిఐ యూ పార్టీలో చేరారు.కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి,కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నాయకత్వంలో ఏర్పడిన ఎంసీపీఐయు పార్టీ నిత్యం ప్రజల సమస్యల కొరకు పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.సూర్యాపేట జిల్లాలో పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై చందుపట్ల పవన్,కళ్యాణ్,కనుకు సతీష్,చింత శ్యామ్,గుండె ప్రణయ్,చీమ శివ లు సుమారు 15 మంది యువకులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి నక్క శ్రీనివాస్,లింగంపల్లి పంచాయతీ రాజ్ ఏఐ సిటియు డివిజన్ నాయకులు సోమగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో పూజలు, అన్నదానం



**కోదాడ టౌన్, మే 1 ( ప్రజా జ్యోతి):** మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో రామాపురం క్రాస్ రోడ్డులో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం పూజలు, అన్నదానం చేశారు. దేవాలయ అర్చకుడు పత్తిపాటి సాయిశర్మ, మమత దంపతుల కుమారుడు చరితార్ద్ శర్మ జన్మదినం సందర్భంగా సుమారు 800 మందికి అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, హేమనాగ గాయత్రి, రంగారావు, శరబయ్య, రామారావు, ఆదినారాయణ, కసారం గురవయ్య, రమేష్, చిగురుపాటి సుధాకర్ పాల్గొన్నారు.

## 139వ మేడే వేడుకలు ఆలేరు పట్టణంలో ఘనంగా మేడే వేడుకలు:

### - కేంద్ర కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లపై తీవ్ర నిరసన

### - నినాదాలు చేస్తున్న నాయకులు



**ఆలేరు, మే 1(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణంలో సిపిఐ (ఎంఎల్) ఎన్ డి ఆర్ పార్టీ కార్యాలయం వద్ద 139వ మేడే కార్యక్రమం సిపిఐ ఎమ్మెల్, ఐఎఫ్టియు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పార్టీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి అయిల రాములు అధ్యక్షత వహించగా జెండా ఆవిష్కరణ చేసి మేడే వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీవ్రంగా విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఆయన హామీ ఇచ్చారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేయడాన్ని తక్షణం పసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జన్నె మల్లేష్, కార్యదర్శి వసుపరి బాల మల్లేష్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, నాయకులు కోలా అనిత, పంగ సరిత, సునీత, జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రవణ్, పార్టీ, నాయకులు పి సాయిలు, పి యాదగిరి, పి నాగరాజు, పి సునీల్, కె యాదగిరి, వి అంజయ్య, బి మల్లయ్య, శ్రీను, కె జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

**కోదాడ టౌన్ ,మే 01 (ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ అనుబంధ సంఘం అయిన బి.ఆర్.టి.యుఆధ్వర్యంలో 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు, బి ఆర్ టి యు జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ నయీమ్ గారు బి ఆర్ టి యు జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1886 మే 1వ తారీఖునాడు అమెరికా నడిబొడ్డున చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న ర్యాలీ పై ఆనాటి ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కై నిర్ధాక్షిణ్యంగా కార్మికులపై విచక్షనా రహితంగా కాల్పులు జరిపించి రక్తపుటేరులు పారించారు. అయినా సరే కార్మికులు పనిగంటలు తగ్గించాలని ఉద్యమాన్ని ఉధృతి చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చి పనిగంటలు తగ్గించారు. ఈ పోరాటంలో అసువులు బాసిన కార్మిక అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే 1 వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు... అని మేడే విశిష్టత గురించి వివరించారు. గత పదేళ్ళ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో ఉన్న సంఘటిత అసంఘటిత కార్మికులకు అనేక విషయాలలో చేయూతనిస్తూ వారి భద్రతకు భరోసా కల్పించిందని ఆయన గుర్తు చేశారు. కార్మికులను కంటికి రెప్పలా కాచుకున్న ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని ఆయన అన్నారు. ఇప్పుడే కాదు ఎప్పుడైనా కార్మికులకు అండగా ఉంటూ వారి తరపున ఎటువంటి పోరాటానికైనా బి ఆర్ ఎస్ పార్టీ బి.ఆర్.టి.యు అండగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్యబాబు,



మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, మామిడి రామారావు, అలవాల వెంకట్, షేక్ సాధిక్, సంపెట ఉపేందర్ గౌడ్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, లారీ వర్కర్స్ యూనియన్ నాయకుడు మునిర్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, చల్లా ప్రకాష్, కర్ల సుందర్ బాబు, షేక్ అబ్బు బకర్, షేక్ ఆరీఫ్, చలిగంటి వెంకట్, బొజ్జా గోపి, దొంగరి శ్రీను, కాసాని మల్లయ్య గౌడ్, చీమ శ్రీనివాసరావు, గంధం శ్రీనివాస్, పొదిల క్రాంతి, భవన నిర్మాణ కార్మిక నాయకుడు చింతల లింగయ్య, పెయింటింగ్ వర్కర్ యూనియన్ నాయకులు కర్ల నరసయ్య, జానీ, డోర్ పాలీష్ వర్కర్స్ నాయకులు రఫీ, సిలివేరు నర్సయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు షేక్ సలీమ్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు సిహెచ్.బుచ్చారావు, మండల బి ఆర్ టి యు నాయకుడు కోళ్ళూరి వెంకట్, కుడుముల సైదులు, ఆనందం వెంకటరావు, పంది లక్ష్మయ్య, షేక్ నాగుల్ మీరా మువ్వా గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 'మేడే' స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం:బాలరాజు



**వలిగొండ మే 01(ప్రజాజ్యోతి న్యూస్):** కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండగడుదామని నాటి మేడేస్ఫూర్తితో హక్కుల రక్షణకై పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు.గురువారం మండల వ్యాప్తంగా 'మేడే' సందర్భంగా వర్కట్ ల్లి,పొద్దుటూరు,తుర్కపల్లి,గొల్నేపల్లి,పహిల్వాన్ పురం,దాసి రెడ్డిగూడెం,మొగిలిపాక గ్రామాల్లో జండావిష్కరణలు నిర్వహించారు.మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద మేడేను పురస్కరించుకొని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య జెండావిష్కరణ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు,అవకా శాలు లేకుండా చేస్తున్నారని ప్రాచీన యుగంలో శ్రామికులను శ్రమదోపిడి చేసుకున్న విధంగా నేటి సమాజంలో పని గంటలను పెంచి పురాతన వ్యవస్థను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు.పని గంటలు పెరగడంతో కార్మికులపై తీవ్రమైన భారం పడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారని దీంతో నిరుద్యోగం మరింత తీవ్రమవుతుందన్నారు.మరోవైపు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి వారికి అనుకూలమైన వారి మూల సిద్ధాంతంగా ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావాలని తీవ్రంగా కృషి చేస్తుందన్నారు.కార్మికులకు పని గంటలను 8 నుండి 12 పెంచి కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు.దేశంలో సమ్మె చేసే హక్కు,పోరాడే హక్కు ప్రశ్నించే హక్కులు లేకుండా చేయడం కోసం అనేక కుట్రలను ముందుకు తెస్తుందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలన్నారు.దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని రైతులు కూలీలుగా మారుతున్నారని విమర్శించారు.2022-23 ప్రపంచ సర్వే ప్రకారం దేశంలో 1% శాతం మంది సంపన్నులు 22.6 శాతం ఆదాయాలను మరియు 40.1% శాతం దేశ సంపదను సొంతం చేసుకుంటున్నారని నాటి బ్రిటిష్ కాలంలో కూడా ఇలా జరగలేదన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్ల,పెట్టుబడుదారుల బొజ్జ నింపుతుందన్నారు.అదేవిధంగా దేశంలో 50% మంది ప్రజల వద్ద 3% శాతం సంపద కూడా లేకుండా పోయిందన్నారు.మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నాలు చేసిందని రైతాంగ తిరుగుబాటుతో వెనక్కు తగ్గిందన్నారు.దేశంలో రోజు కూలి 300 రూపాయలకు పడిపోయిందని ప్రజలు మూడు పూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధుల లేమితో నీరుగార్చే ప్రయత్నం చేస్తూ పథకాన్ని తొలగించే కుట్రలు చేస్తుందన్నారు.ప్రజలు,కార్మికులు,కర్షకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కందడి సత్తిరెడ్డి,వాకిటి వెంకటరెడ్డి,పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహా,పార్టీ మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రర్,చీర్క శ్రీశైలం రెడ్డి,దుబ్బ లింగం,కల్కూరి ముత్యాలు,మొగిలి పాక గోపాల్,ఏలే కృష్ణ,నాయకులు రాధారపు మల్లేశం,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర,కర్నాటి మత్స్యరాణి,ధ్యానబోయిన యాదగిరి,వేముల నాగరాజు,కొమ్ము స్వామి,పాలోజు శంకరాచారి,మైసోళ్ల నరేందర్,పోలేపాక విష్ణు,వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు గూడూరు చిన్న బుచ్చిరెడ్డి,పల్సం స్వామి,గంగాపురం కిష్టయ్య,పలుసం లింగం,గుండెపురి నర్సింహా,బొడ్డుపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకల ను పురస్కరించుకొని జెండాను ఎగురవేసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాకు నగరంలో పని గుంట పని గంటలు తగ్గించాలని కోరుతూ కార్మికుల ప్రాణ త్యాగ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవంను కార్మికులు పండుగగా ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు.కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్సీ సైదులు, యూనియన్ సెక్రటరీ వి సేవియా, ఎండి జలీల్,ఏఐటీయూసీ నాయకులు దంతాల రాంబాబు,చామల అశోక్,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 139 మేడే కార్మిక దినోత్సవం

### - కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి)**:కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మాభిక్షం భవనం నందు 139 మేడే కార్మిక దినోత్సవాన్ని దంతాల రాంబాబు అధ్యక్షతన ఏఐటీయూసీ,సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఎర్రజెండాను బెజవాడ వెంకటేశ్వర్లు,ఏ ఐ టి యు సి జెండాను చామల అశోక్ కుమార్ ఎగురవేశారు.ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.19వ శతాబ్దంలో కార్మికుల 12 నుంచి 18 గంటల పని విధానం వల్ల పెట్టుబడిదారి వర్గాలు శ్రామిక వర్గాన్ని అధిక దోపిడీ చేశాయని,ఆ దోపిడిని ఎదుర్కోవడానికి 1886 మే 1 నుంచి నాలుగు రోజులపాటు అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కై జరిగిన పోరాటాలు,ప్రాణ త్యాగాలను అర్పించి కార్మికులు తమ హక్కులను సాధించుకోగలిగారు దాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచవ్యాప్తంగా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపు కుంటున్నామని,కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని తీసేసి మళ్లీ 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చే విధంగా నల్ల కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని,భారతదేశంలో కార్మికుల శ్రామిక వర్గ హక్కుల కోసం ఏర్పడిన మొట్టమొదటి ట్రేడ్ యూనియన్ ఏఐటియుసి అని,కార్మికులు ఏఐటీయూసీ జెండా అందుకొని తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచి వేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు.బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్లు ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే,విమానయానం,పోర్టు,ఎల్ఐసి,బిఎస్ఎన్ఎల్ సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుటిల నీచ ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు.కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మించి కాలయాపన చేయడం తగదన్నారు.అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ తో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.అనంతరం 22వ వార్డు కమిటీ,రాజీవ్ నగర్ ఆటో యూనియన్,ఇంద్రమ్మ హాస్పిటల్ దగ్గర సివిల్ సప్లై యూనియన్,బొడ్రాయి బజార్లో రిక్షా యూనియన్,మెయిన్ రోడ్ లో టైలరింగ్ యూనియన్,మార్కెట్ రెండవ గేటు దగ్గర రిక్షా యూనియన్ కొత్త మార్కెట్ గెట్ దగ్గర టిప్పర్ డ్రైవర్స్ యూనియన్,కొత్త బస్టాండ్ ఆర్టీసీ డ్రైవర్ యూనియన్,జనగాం క్రాస్ రోడ్ ఆటో యూనియన్,పూల సెంటర్ ఫ్లవర్స్ డెకరేషన్ యూనియన్, హెచ్పీసీఎల్ డ్రైవర్స్ యూనియన్ దగ్గర జెండాలు ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,బొమ్మగాని శ్రీనివాస్,నిమ్మల ప్రభాకర్,టైలరింగ్ యూనియన్ నాయకులు దీకొండ శ్రీనివాస్,పున్నం రమేష్,టిప్పర్ డ్రైవర్ యూనియన్ నాయకులు నరేష్,నాగరాజు,సివిల్ సప్లై నాయకులు ఏసు,వెంకటేశ్వర్లు మహిళా సంఘం నాయకులు దేశ గాని హేమలత,యూత్ నాయకులు హరి,మైనారిటీ నాయకులు ఎండి పాషా,రిక్షా యూనియన్ నాయకులు,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దాం

### - ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య

### ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**భూదాన్ పోచంపల్లి,మే 01(ప్రజాజ్యోతి)** దేశంలో ప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య ఆధ్వర్యంలో ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య ఉపాధ్యక్షులు చేరాల ప్రేమ్ కుమార్ పొన్నమొని సహదేవ్ తంగేళ్ల దశరథ ప్రధాన కార్యదర్శి గోరకంటి నవీన్ కోశాధికారి పొనమెని ధనంజి మోటి మల్లేష్ పెద్దల మల్లేష్ పెద్దల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మేడే కార్మికుల దినోత్సవాలు

**భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలోజెండాఆవిష్కరణలుఎల్**
**ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**
**భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు**
**మహమ్మద్ అఫ్జల్**



**నడిగూడెం,మే1, ప్రజా జ్యోతి**:మండలంలోని అన్ని గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో మేడే దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో జరిగిన మేడే ఉత్సవాల్లో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు మహమ్మద్అఫ్జల్ కార్మికుల జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్మికులందరూ తమ సమస్యల పోరాటానికి ఏకమై పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. సంఘాలు వేరైనప్పటికీ కార్మికులందరూ ఒక్కటేనని అన్నారు.ఏ ఐ టి యు సి, సిఐటియుసిసంఘాల భవన నిర్మాణ కార్మికులతో పాటు,పెయింటర్స్, ఎలక్ట్రీషియన్ సంఘాల నాయకులు, కార్మికులు కలిసికట్టుగా ఉండాలని కోరారు. కార్మికులు జీవన పోరాటాలు చేస్తున్నారని వారికి సంఘ నాయకులు చేదుడు వాదోడుగా ఉండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు.ప్రభుత్వం ద్వారా అర్హత కలిగిన ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వివరించారు.కార్యక్రమాల్లో సిపిఎంమండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ,ఎలక్ట్రిసిటి యూనియన్ మండల అధ్యక్షుడు బూరుగడ్డ థామస్,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఆనంద్,సిఐటియు అనుబంధ సంఘాలైన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పల్లపు తిరుమలేష్,హమాలి యూనియన్ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గంటెపంగు సైదులు,ఆటో యూనియన్ వర్కర్స్ మండల అధ్యక్షుడు జాకీర్ లు తమ తమ కార్యాలయాల వద్ద మేడే పర్వదినం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు.మండల కేంద్రంలో కార్మిక నాయకు లు మేడే వర్ధిల్లాలి,ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పల్లపు శ్రీనివాస్,దేవరంగుల వీరన్న ,వల్లెపు శ్రీనివాస్,గుంజా వెంకన్న,గుంజా తిరుమలేష్,వివిధ సంఘాల కార్మిక నాయకులురవి,జానీ,వీరబాబు,బాబు, కార్మికులు,కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కబడ్డీ శిక్షణా శిబిరం ప్రారంభం



**హాలియా,ఏప్రిల్1(ప్రజా జ్యోతి)** జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో హాలియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రభుత్వ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నెల రోజులపాటు జరిగే శిక్షణా శిబిరంలో ఉత్తమ క్రీడాకారులను తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కోచ్ శనగల ఎల్లయ్య,పీడీ వెంకట్రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ పీఈటీలు ఎడవల్లి రాంబాబు,షేక్ జలీల్,షహీద్,పరమేష్, చంద్రశేఖర్,రాము,నరేష్,సురేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమలింగం కత్వ గేట్లను మూసివేసిన అధికారులు



**వలిగొండ మే 01(ప్రజాజ్యోతి న్యూస్)** మండల కేంద్రం నుండి కాటపెల్లి వరకు రోడ్డు వెడల్పు నిర్మాణం జరుగుతున్న క్రమంలో భీమలింగం కాల్వపై ఆర్ అండ్ బి అధికారులు వంతెనలను నిర్మించుటకు అంతరాయం కలుగుతున్నందున సంగెం వద్ద భీమలింగం కత్వ గేట్లు మూసివేసి నీటిని నిలుపుదల చేస్తున్నామని ఇరిగేషన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.వలిగొండ నుండి సుంకిశాల వరకు భీమలింగం కాల్వపై 7 వంతెనల నిర్మాణం చేయుట కొరకు నీటిని నిలుపుదల చేస్తున్నామని వంతెనల నిర్మాణం పూర్తయిన వెంటనే నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.దీనికి రైతులు ఇరిగేషన్ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

## టి యు డబ్ల్యూ జె 143 జిల్లా ఉపాధ్యక్షులుగా బస్సా శ్రీనివాస్ ఎన్నిక



**నల్గొండ మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షునిగా చిట్యాల నమస్తే తెలంగాణ విలేకరి, సీనియర్ జర్నలిస్టు బుస్సా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఏప్రిల్ 30న నల్లగొండలోని టీఎన్జీవో భవన్ లో జరిగిన జిల్లా కమిటీ ముఖ్యుల సమావేశంలో శ్రీనివాసులును జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కమిటీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనల మేరకు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గుండుగోని జయశంకర్ ,ఇతర నాయకులతో పాటు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

**వలిగొండ మే 01(ప్రజాజ్యోతి న్యూస్):** మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన జినుకల ప్రశాంతి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 56 వేల రూపాయల చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా యాదవ్ బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య నాయకులు దామెర అంజయ్య,జినుకల మల్లేష్,కసిరబోయిన వెంకటేష్,నరాముల మహేష్,రేఖ మత్స్యగిరి,కందుకూరి సంజీవ,ముక్కాంల గణేష్,జినుకల రాజు,జక్కుల మత్స్యగిరి,ఓరుగంటి లక్ష్మయ్య,పాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మే డే స్ఫూర్తితో మోడీ కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేసే వరకు పోరాడుదాం

**- ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ**




**భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి)** కార్మిక హక్కులను కల్పిస్తూ మొదలైన మేడే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం కార్మికులను అణిచివేయడానికి తీసుకొస్తున్న నాలుగు నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు పోరాడుదామని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ పిలుపునిచ్చారు. 139 మే డే సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఐఎఫ్టియు ఎర్రజెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు పోతగల నరసింహ లక్ష్మీనారాయణ ప్రసాద్ అరుణ్ సతీష్ మహేందర్ సతీష్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా ఎర్రజెండా




**అనంతగిరి మే 1(ప్రజా జ్యోతి)** కార్మికులకు అండగా ఎర్రజెండా అని అనంతగిరి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు స్థానిక అనంతగిరి మండలంలో మేడే సందర్భంగా వివిధ గ్రామాలలో సిపిఐ ఎర్ర జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని వారన్నారు. కేంద్రంలో రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే సందర్భంగా వివిధ గ్రామాలలో కార్మికులు పండగ దినముగా పాటిస్తూ శాంతినగర్ నుండి అనంతగిరి మండల కేంద్రంలో ఊరేగింపుగా ర్యాలీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మికులు కదిలి రావాలని వారన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో పదో ర్యాంక్ సాధించిన ఓరుగంటి ప్రద్యుమ్న



**మేళ్లచెరువు, చింతలపాలెం మే 1 (ప్రజా జ్యోతి)** : పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో పదో ర్యాంక్ సాధించి మేళ్లచెరువు గ్రామానికి చెందిన ఓరుగంటి ప్రద్యుమ్న ప్రతిభ చాటాడు. బుధవారం విడుదలైన ఫలితాల్లో 600లో 584 మార్కులతో సత్తా చాటాడు. ప్రద్యుమ్న పొందిన మార్కులు: తెలుగు %-% 96, హిందీ %-% 99, ఇంగ్లీష్ %-% 97, గణితం %-% 99, సైన్స్ %-% 96, సోషల్ %-% 97. కోదాడలోని శ్రీ చైతన్య టాలెంట్ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్న ప్రద్యుమ్న, ప్రాథమిక విద్యను స్వగ్రామంలోని శాంతి స్కూల్లో 5వ తరగతి వరకు పూర్తి చేశాడు. 6, 7వ తరగతులు చలకుర్తిలోని నవోదయ స్కూల్లో చదివాడు. ఓసీ కేటగిరీలో నవోదయలో సీటు సాధించటం ద్వారా అప్పుడే తన ప్రతిభను నిరూపించాడు. ప్రద్యుమ్న తండ్రి ఓరుగంటి నరసింహారావు మేళ్లచెరువు శాంతి స్కూల్ ప్రిన్సిపాల్‌గా, తల్లి వాసవి మేళ్లచెరువు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఐఐటీ సాధించడమే తన లక్ష్యమని ప్రద్యుమ్న చెప్పాడు. మంచి మార్కులతో సత్తా చాటిన ప్రద్యుమ్న కు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# అక్రమంగా చెరువు మట్టి తరలింపు

**- అనుమతులు లేకుండానే తవ్వకాలు**

**- కన్నెత్తిచూడని ఇరిగేషన్ అధికారులు**



**చౌటుప్పల్ మే1 ( ప్రజా జ్యోతి ) :** మండలంలోని దేవలమ్మ నాగారం చెరువు మట్టిని అక్రమార్కులు దర్జాగా తవ్వి తరలిస్తున్నారు.

ఈ ప్రాంతాల పరిధిలో మట్టికి మంచి గిరాకీ ఉండడంతో రేయింబవళ్లు అక్రమంగా తవ్వేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జేసిబి ల సాయంతో మట్టిని తవ్వి తిప్పర్ల ద్వారా చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం మండలంలోని పలు ఇటుక బట్టీలకు బేరాలు కుదుర్చుకొని ఇక్కడి మట్టిని తవ్వి తరలించేస్తున్నారు. దూరాన్ని బట్టి టిప్పర్లకు మట్టి రూ. పది వేల నుంచి రూ. పదిహేను వేలు వరకు విక్రయిస్తూరు.

**- అనుమతులు లేకుండానే తవ్వకాలు :**

వాల్టా చట్టం ప్రకారం సొంత భూముల్లోనైనా.. ప్రభుత్వ భూముల్లోనైనా మట్టి తీయాలంటే ముందుగా తాహసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలి.

చెరువుకుంటల్లో మట్టిని తీయాలంటే ఇరిగేషన్ ఇంజనీర్లు తహసిల్దార్ అనుమతులు తీసుకోవాలి.

కానీ ఇవేమీ లేకుండా వోల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, భూగర్భ గనుల శాఖ అధికారులు స్పందించి చెరువులలో మట్టి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- కన్నెత్తిచూడని ఇరిగేషన్ అధికారులు**

దేవలమ్మ నాగారం చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఇరిగేషన్, మైనింగ్ అధికారులు ఎవరూ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు.

భారీగా మట్టితవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కుల వద్ద ముడుపులు తీసుకొని వారికి సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో టిప్పర్లను పట్టుకున్నా నామమాత్రపు జరిమానాలు వేసి వదిలేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కొంతకాలానికి చెరువులు గుంతలమయం అవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## నడిగూడెంలో వేసవి ఉచిత కబడ్డీ శిక్షణను ప్రారంభించిన చైర్ పర్సన్ తిరుపతమ్మ



**నడిగూడెం, మే 1 ,ప్రజా జ్యోతి:** వేసవి కాలంలో క్రీడాకారులకు నిర్వహిస్తున్న వేసవి ఉచిత కబడ్డీ కోచింగ్ శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు.గురువారం నడిగూడెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత కబడ్డీ కోచింగ్ సెంటర్ ను ఎస్ఐ జి అజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు శిక్షణ శిబిరాలు దోహదపడతాయని, శిక్షణ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఎస్ఐ జి. అజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, పెటా డివిజన్ అధ్యక్షులు పాతకోట్ల ప్రకాష్, ఫిజికల్ డైరెక్టర్ పల్లపు నాగేశ్వరరావు, మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతి కుమార్,ఉపాధ్యాయులు మేరాజుద్దీన్, ఇంతియాజ్, కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి కరుణాకర్, క్రీడాకారులు రియాజ్, గుండు విజయ రామారావు,పాతకోట్ల నాగరాజు, ఎలుగూరి నాగరాజ్ ఎలుగూరి సతీష్, దున్న ప్రవీణ్, పందిట్ నవీన్ కుమార్,తుంగం మల్లేష్, దున్న శ్రీకాంత్, సాయి, అంజన్ గౌడ్, గుంజ మహేష్, యాకోబు, దున్నా ప్రమోదు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వర్మి కంపోస్టు ద్వారా గ్రామపంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన**

**- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి పనులను తనిఖీ**



**నల్గొండ మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వర్మి కంపోస్టు ద్వారా గ్రామపంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన అన్నారు. గురువారం ఆమె జిల్లాలోని చిట్యాల, నార్కెట్ పల్లి మండలాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, గ్రామపంచాయతీల ద్వారా నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ముందుగా ఆమె నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేములలో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. కాగా ఈ పల్లె ప్రకృతి వనం 3 సంవత్సరాల క్రితమే పూర్తి కావడంతో పల్లె ప్రకృతి వనం నిర్వహణ బాధ్యతలను ఉపాధి హామీ ద్వారా చేయలేకపోతున్నట్లు నిర్వాహకులు తెలపగా, పల్లె ప్రకృతి వనంలోని చెట్లకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా క్రమం తప్పకుండా నీరు అందించాలని, అదే విధంగా గ్రామపంచాయతీ ద్వారా నిర్వహణ బాధ్యతలను సైతం చూడాలని ఆమె సూచించారు. అనంతరం నార్కెట్ పల్లి లో సగ్రిగేషన్ షెడ్ ను సందర్శించి వర్మి కంపోస్ట్ తయారీని తనిఖీ చేశారు. ఉదయం ఎన్ని గంటలకు వస్తారని.....? చెత్తను వేరు చేసేటప్పుడు తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేస్తున్నారని.....? కూలీలను అడిగి తెలుసుకున్నారు. వర్మి కంపోస్ట్ ద్వారా వచ్చిన ఎరువును గ్రామపంచాయతీ మొక్కలు ,ఇతర మొక్కలకు వాడుతున్నామని తెలుపగా, గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా వర్మి కంపోస్టును తయారు చేయాలని, వచ్చిన మొత్తంలో కొంత వర్మీ కంపోస్ట్ అమ్మినట్లయితే గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుందని డైరెక్టర్ చెప్పారు. మాదే ఎడవల్లిలో ఒక రైతు పొలంలో ఏర్పాటు చేసిన నీటి కుంటను డైరెక్టర్ పరిశీలించారు. తనకు రైతుకు 4 ఎకరాల భూమి ఉందని, వర్షాకాలంలో ఊట కుంటలోని నీరు పొలానికి వినియోగించడంతో పాటు, చేపలు పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద గడ్డపారలు సరఫరా చేయడం లేదని, అలాగే గతంలో పార కోసం ప్రతిరోజు పది రూపాయలు ఇచ్చేవారని ఇప్పుడు ఇవ్వటం లేదని కూలీలు డైరెక్టర్ దృష్టికి తీసుకురాగా విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నార్కెట్ పల్లి ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

## బీజేపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు కవిత**



**నడిగూడెం, మే 1, ప్రజా జ్యోతి:** బిజేపీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండారు కవిత రెడ్డి అన్నారు నడిగూడెం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రౌత్ కళ్యాణ్ తండ్రి నాగేశ్వరావు అనారోగ్యం తో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు.పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- ఐఎన్టీయూసీ మండలాధ్యక్షుడు గొర్రె శ్రీనివాస్ యాదవ్**




**పాలక వీడు, మే 1( ప్రజా జ్యోతి):**గురువారం రోజున మేడే సందర్భంగా పాలకీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ ఆవరణలో మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు గొర్రె శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి జండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ( ఐ ఎన్ టి యు సి అనుబంధం) ఆధ్వర్యంలో నిర్వహించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలు జిల్లా అధ్యక్షుడు నాగన్న గౌడ్ ద్వారా, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికులందరికీ మే డే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ ఐఎన్టియుసి అధ్యక్షులు వి. హనుమ రాజు, ఉపాధ్యక్షులు జి చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తూరి రమణ, ఐ ఎన్ టి యు సి నాయకులు గడ్డం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి:చెరుపల్లి సీతారాములు



**చిట్యాల మే 01(ప్రజా జ్యోతి)** కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు.చిట్యాల లో సిఐటియు, సిపిఎం లో ఆధ్వర్యంలో గురువారం నాడు జరిగిన మేడే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు.కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసేది కమ్యూనిస్టులే అని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను నేటి పాలక పక్షాలు పన్నెండు గంటల పని దినాలను అమలు చేయడం కోసం పోటీ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబించే కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ముందుగా సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఎర్రజెండా లతో ప్రదర్శన నిర్వహించారు.సిపియం కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహా, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏళ్ల మారయ్య, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ వద్ద అజీజ్, క్లాత్ అండ్ రెడీ మేడ్ వర్కర్స్ వద్ద అఫ్జల్, కూరగాయల హమాలీ యూనియన్ దగ్గర మల్లెబోయిన సింహాద్రి, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ వద్ద బరాల స్వామి, కమ్మంపాటి నర్సింహా, హమాలీ యూనియన్ దగ్గర మోటె క్రిష్ణయ్య,ఐడియల్ వర్కర్స్ యూనియన్ దగ్గర నాగయ్య జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,పబ్బు స్వామి,తాడూరి చంద్రం, తిరుపతి,సిలివేరు అంజయ్య, దాడి అరుణ మేడి సుగుణమ్మ, బాకీ అండాలు, మల్లారెడ్డి,బండారు శంకర్, మాదరబోయిన వెంకన్న, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, అర్జున్ పాల్గొన్నారు.

# నర్సరీల ద్వారా రైతులకు, ఇంటి యజమానులకు ఇచ్చే మొక్కలు ఉపయోగపడే విధంగా ఉండాలి

**పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి పనులతో పాటు, ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి పనులతో పాటు, ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ఉపాధి హామీ పథకం కింద పెంచుతున్న నర్సరీల ద్వారా రైతులకు, ఇంటి యజమానులకు ఇచ్చే మొక్కలు వారికి ఉపయోగపడే విధంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన అన్నారు .ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వేతనం గిట్టుబాటు అయ్యేవిధంగా పనులు చేపట్టాలని అన్నారు. నల్గొండ జిల్లాలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఆమె నల్గొండ జిల్లాలోని చిట్యాల,నార్కెట్ పల్లి మండలాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులతో పాటు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన పనులను తనిఖీ చేశారు. ముందుగా చిట్యాల మండలం పెదకాపర్తి లో ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. పెద్ద కాపర్తి గుట్టమీద కందకం తవ్వే పనులను చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి రోజు వేతనం ఎంత వస్తున్నదని అడిగారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రోజువారీ వేతనం అధికంగానే వస్తున్నదని, ప్రతిరోజు 250 రూపాయలు పైగానే వస్తున్నదని కూలీలు తెలిపారు. అనంతరం నర్సరీని తనిఖీ చేసి నర్సరీ బాగుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీ నిర్వాహకులతో మాట్లాడుతూ నర్సరీలో ఎలాంటి మొక్కలు పెంచుతున్నారని.....? ఇళ్లలో పెంచుకునేందుకు ఎలాంటి మొక్కలు ఇస్తున్నారని.....?రైతులకు ఎలాంటి మొక్కలు ఇస్తున్నారని....? అడిగి తెలుసుకున్నారు. రైతులు పంట పొలాలలో పొలం గట్ల పై వేసుకునేందుకు రైతులకు పనికొచ్చే మొక్కలు ఇవ్వాలని, ఇళ్లల్లో పెరటి మొక్కలను ఇవ్వాలని ఆమె సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఎక్కువ వేతనం వచ్చే విధంగా పనులు ఇవ్వాలని, పనులు గుర్తింపు సమయంలోనే అలాంటి పనులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చిట్యాల ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.



# మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ**




**భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి)** మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ అన్నారు. గురువారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం పోచంపల్లి పట్టణ కేంద్రంలో బహిరంగ సభ సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు పట్టణ నాయకులు వద్దేపల్లి యాదగిరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ నరసింహ మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను అనిచి వేసే విధంగా 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్ లలో పొందుపరిచిందని విమర్శించారు.139 సంవత్సరాల క్రితం 8 గంటల పనికోసం పోరాడి అమరులైన చికాగో అమరవీరుల స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించడం కోసం కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాల్సిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా , కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డిపట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు లింగారెడ్డి ప్రసాదం విష్ణు గూడూరు బుచ్చిరెడ్డి అందిన జ్యోతి పట్టణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి పురుషోత్తం రెడ్డి కోట రమేషు బాబు జంగమ్మ వసంత శ్రీ సాయి మెటల్ సూపర్ ఫైన్ శాండ్ లిమిటెడ్ యూనియన్ లారి యూనియన్ మున్సిపల్ యూనియన్ మరియు బుగ్గ లక్ష్మయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో 554 మార్కులతో మండల సెకండ్ ర్యాంక్ సాధించిన గాదె హిమాజ

**పాలక వీడు, మే 1(ప్రజా జ్యోతి):**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవనిపురం లో గల డిసిఎల్ హై స్కూల్ విద్యార్థిని గాదె హిమాజ పదవ తరగతి పరీక్షల్లో 554 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్, మండల స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినది. ఈ సందర్భంగా డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రాజు, సిజిఎం నాగ మల్లేశ్వర రావు,స్కూల్ సెక్రటరీ ఎన్. తిరుపతి రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జి దేవాసియ లు విద్యార్థిని హిమాజ ను అభినందించారు. వారు మాట్లాడుతూ ఆమె కృషి, పట్టుదల, టీచర్ల మార్గదర్శకత వల్లనే ఈ ఘనత సాధించగలిగిందన్నారు. హిమాజ తండ్రి శంకర్ నారాయణ అదే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. హిమాజ మాట్లాడుతూ నా విజయానికి కోసం తండ్రి, తల్లి, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అందరి సహకారానికి ఫలితమని పేర్కొంది.ఈమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.



# ధాన్యం తరలింపుకు ఎక్కువ సంఖ్యలో లారీలు పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ఎల్లారెడ్డిగూడెం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ**





**నల్గొండ మే 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడా లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో సరైనన్ని లారీలు లేకపోవడం వల్ల ధాన్యం తరలింపు మందకోడిగా నడుస్తున్నదని తెలుసుకొన్న జిల్లా కలెక్టర్ లారీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎక్కువ వాహనాలు ఏర్పాటు చేసి తక్షణమే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ధాన్యాన్ని తరలించేందుకు సకాలంలో ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించినప్పటికీ స్పందించనందుకు గాను లారీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్ కు చెల్లింపులు ఆపాలని చెప్పారు. ధాన్యం సేకరణ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్య తప్పదని ఆమె హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. మిల్లర్లు సైతం వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు సరైన తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిట్యాల లో ఉన్న ఉదయ రైస్ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని, అలాగే హమాలీలు సైతం త్వరితగతిన ధాన్యాన్ని దించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు 7,8 లారీలు మాత్రమే ఏర్పాటు చేయగా, ఇంకా ఎక్కువ మొత్తంలో లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు ఉన్నారు.

# మేడే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి

**- ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్ గెలుపు**



**సంస్థాన్ నారాయణపురం, మే 01, (ప్రజాజ్యోతి) :** మే డే ఉత్సవాల స్ఫూర్తితో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మేడే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్తూపం వద్ద మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు జెండా ఎగురవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులనే ప్రపంచవ్యాప్తంగా నేడు కార్మికులు మేడే ఉత్సవాలుగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నల్ల చట్టాలను చేసిందన్నారు. మే డే స్ఫూర్తి తోనే కార్మికులు, రైతులు తిరుగుబాటు చేసి నాలుగు నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి నేడు చేతులెత్తేసింది అన్నారు. నిరుద్యోగులను, కార్మికులను ప్రభుత్వం నేడు బజార్లో పడేసిందని విమర్శించారు. అన్ని రంగాల కార్మికులంతా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కలకొండ సంజీవ, సుర్వి నర్సింహ, ఏఐటియుసి మండల అధ్యక్షుడు దుబ్బాక సంజీవ, పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి గౌడ్, పల్లె గోపాల్ రెడ్డి, పల్లె సీతారాంరెడ్డి, పల్లె విమలమ్మ, శనిగల నరేష్, గడ్డం యాదగిరి ,జనగాం శంకరయ్య, ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య, నల్లవెల్లి ముత్యాలు, మారగోని నాగరాజు, కుర్ర శంకర్, తోకల రామ్ రెడ్డి, మన్నె భీమారెడ్డి, గుండు నరసింహ, మొగుదాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను, కార్మికుల ఐక్యతను చేసేది మేడే

**- సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**



**అడ్డగూడూర్ మే 01 (ప్రజా జ్యోతి)** అడ్డగుడూర్ మండల కేంద్రం మరియు పలు గ్రామాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, సి.ఐ. టు.యూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడ%శీ% జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ చికాగో నగరన్న లక్షలాది మంది కార్మికుల రక్తంలో నుంచి పుట్టిన జెండా ఈ ఎర్ర జెండా అన్ని అన్నారు. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది కార్మికులు రోడ్డు మీదకు వచ్చి తమ హక్కుల కోసం పన్నెండు గంటల పని విధానాన్ని తగ్గించి ఎనిమిది గంటలకే పరిమితం చేయాలని శ్రమదోపిడి చేస్తున్న యాజమాన్యాలను నిలదీస్తున్నటువంటి కార్మికులందరూ సంతోషంతో జరుపుకునేట ువంటి ఈ మేడే అని అన్నారు. అదేవిధంగా సామ్యవాద పద్ధతిలో అనేక ఉద్యమాలు ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన అని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న తరుణంలో కూడా అనేక పోరాటాలకు ఎర్రజెండా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది ఇలాంటి ఎర్రజెండను అన్ని రకాల కార్మికుల ఆదరించి పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ భద్రత లేకుండా భవన కార్మికుల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రమాదవశాత్తు ఎక్స్గ్రేషియా పెద్ద ఎత్తున ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుగా డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, రెపకా శాఖ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చిత్తలూరి మల్లయ్య,నర్సయ్య,స్వామి,మల్లేష్,వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పాలక వీడు కే జి బి వి స్కూల్ పది లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు



**పాలక వీడు, మే 1)ప్రజా జ్యోతి):** బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కేజీబీవీ పాలకవీడు బాలికలు అత్యధిక మార్కులు సాధించినారు అని ఎస్ ఓ బ. సుజాత తెలియజేసినారు. పాఠశాల నుండి 27 మంది బాలికలు పరీక్షలు రాయగా 25 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించినారు. అత్యధిక మార్కులు సిహెచ్. స్రవంతి, 564/600 సాధించినారు. ఐదు మంది బాలికలు 500కు పైగా మార్కులు సాధించినారు. 16 మంది బాలికలు 450కు పైగా మార్కులు సాధించినారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులందరికీ ఎస్ ఓ పి. సుజాత, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసినారు.

## యాదాద్రి కోర్టు నూతన జడ్జి చండీశ్వరీ దేవిని ఎర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బార్ అధ్యక్షులు శ్రీహరి



**యాదగిరిగుట్ట ,మే 1(ప్రజా జ్యోతి)**యాదాద్రి నూతన జడ్జిగా శ్రీ చండీశ్వరి దేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి జడ్జి చండీశ్వరి దేవిని పూల మొక్కతో స్వాగతించి, శాలువా తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి మాట్లాడుతూ అడ్వకేట్లు బెంచ్ అండ్ బార్ , డెకోలం , డీసెన్సిగా వ్యవహరించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుడ్ల స్వామి, సీనియర్ న్యాయవాది ఎం. రాజిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెంట రమేష్ , ప్రధాన కార్యదర్శి ఐరేని కృష్ణ , దండబోయిన గణేష్ యాదవ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బి .రేణుక ,కార్యవర్గ సభ్యులు బోందుగుల వినీత , కనకరాజు న్యాయవాదులు డప్పు వీరస్వామి , గొట్టిపాముల సాయికృష్ణ ,ఎరుకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బెల్లంకొండ సోమయ్య 23వ వర్ధంతి



**పెన్ పహాడ్ మండలం మే 01 (ప్రజా జ్యోతి):**, మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో కామ్రేడ్ బెల్లకొండ సోమయ్య 23వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ బెల్లకొండ సోమయ్య మేడే రోజున మరణించడం వారు సిపిఎం పార్టీ సర్పంచ్ గా కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నో ఏండ్లు పనిచేసి నిరంతరం ప్రజల కోసం పోరాడి వ్యక్తి ప్రజల ఆదరణ పొందిన మహానుభావుడు వారు లేకపోయినా వారు చేసిన పోరాటాలు మనకు గుర్తున్నాయి వారు మేడే నాడు మరణించడం మరుపురాని ఘట్టంని ఆ మరణం అందరికీ సహజపడదని ఒక నీతి నిజాయితీ పరుడు కలిగిన మచ్చలేని నాయకుడికి మాత్రమే వర్తిస్తుందని ఆ సాధ్యం సోమయ్య కు మాత్రమే దక్కిందని అన్నారు. వారి వారసుడు డాక్టర్ బెల్లం డాంగే వారి సతీమణి బెల్లంకొండ విజయ్ వారి కుమారులు కోడళ్ళు క్రాంతి మౌనిక సాయి రజిత మరియు సోమయ్య కూతుర్లు కూడా అదే మార్గంలో నడుచుకుంటూ వారి తల్లిదండ్రులు చూపించిన ఆశయాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ మనోభావాలతో ముందుకెళ్తున్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళట కొరకు పందిరి నాగయ్య ఈరోజు ఎర్రజెండా ఎగిరేవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి బండి శ్రీరామ్ రెడ్డి వెళ్లకుండా నాగభూషణం గుండు అంజయ్య వరికల్లు అంజయ్య గోపి సోమయ్య బచ్చలకూరి రాములు బచ్చలకూరి వెంకయ్య వట్టికూటి జానయ్య రెడబోతు బిక్షంరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవాళికి దోపిడీ నుండి విముక్తి కలిగించేది ఎర్రజెండా పోరాటాలే

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు పిలుపు**



**మోతె మే 1( ప్రజా జ్యోతి):** ప్రపంచ మానవాళికి దోపిడి నుండి విముక్తి మార్గం కలిగించేది ఎర్రజెండా పోరాటాలె అని కార్మికులు, కర్షకులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు అన్నారు. గురువారం మేడే సందర్భంగా మోతే మండల పరిధిలోని సిరికొండ, రాఘవాపురం ఎక్స్ రోడ్, రాఘవాపురం, నామవరం, మోతే, రావి పహాడ్, మామిళ్లగూడెం, బిఖ్యా తండా గ్రామాలలో సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి అమలవుతున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల గా మార్చి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటుందని అన్నారు. దేశంలో అమలవుతున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వామపక్ష మార్గాలే ప్రత్యామ్నాయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య సామ్యవాద విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ దేశంలోని మేధావులు అభ్యుదయవాదులు ప్రశ్నించే శక్తులు జర్నలిస్టుల పైన హత్యలు దాడులు దౌర్జన్యాలు చేస్తుందని తెలిపారు. ప్రశ్నించే శక్తులను అంతమందిస్తూ కొంతమంది మత ఉన్మాదాన్ని ప్రేరేపిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని అన్నారు మేడే స్ఫూర్తితో రాబోయే కాలంలో పెరుగుతున్న ధరలు నిరుద్యోగం ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం ఐక్యంగా పోరాట బాట కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగం రక్షించబడాలన్న ప్రజాస్వామ్యం మనగలగాలన్న పౌరుల హక్కులు కాపాడాలన్న దేశానికి ప్రత్యామ్నాయం వామపక్ష రాజకీయాలు తప్ప మరేవి లేదని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ సామాన్య ప్రజలకు కూడా రక్షణ లేకుండా పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా పోరాటాల్లోకి ప్రజలు విస్తృతంగా రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా అంగన్వాడి వంటి స్కీం వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని అన్నారు జిల్లాలోని కార్మిక సోదరులకు సిపిఎం పార్టీ తరఫున మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, చర్లపల్లి మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోస పాటి శ్రీనివాస్, పిడమర్తి అశోక్, నాగం మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, సిపిఎం నాయకులు కాంపాటి జానయ్య, వెలుగు మధు, సోమ గాని మల్లయ్య, షేక్ జహీనాభి, ఎర్రబోయినమాల్సూర్, బోడపట్ల హుస్సేన్, దోసపాటి ఈదయ్య, ఉపేందర్, మంజుల, షేక్ సైదులు, జలగం తిరుపతయ్య, ఈదయ్య, వెంకన్న, పద్మ, బానోతు లచ్చిరాం, భానోత్ వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలి

**- జిల్లా మొదటి ర్యాంక్ విద్యార్థులను అభినందించిన-**
**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**చండూరు మే 1 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని గుడిసె అమూల్య శ్రీ మరియు మండల ర్యాంకర్లను గురువారం నాడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయం నందు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన కోటయ్యగూడెంనకు చెందిన అమ్మాయి 590 మార్కులతో ఉమ్మడి నల్గొండ జిల్లా మొదటి ర్యాంకును మరియు స్టేట్ ర్యాంకు సాధించడం మునుగోడు నియోజకవర్గానికి గర్వకారణమని, అమ్మాయికి విద్యను అందించిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నానని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేయిల పాఠశాలల్లో గాంధీజీ పాఠశాల మొదటి ర్యాంకును సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని, ఒకసారి తక్కువ మార్కులు వచ్చాయి కుంగిపోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని, ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి చెందానని ఇంట్లోనే కూర్చుంటే మళ్ళీ ఇప్పుడు ఎమ్మెల్యేగా తాను గెలిచే వాడిని కానని ఉదహరిస్తూ... తక్కువ మార్కులు వచ్చాయని ఎప్పుడూ కూడా కృంగిపోవద్దని, మునుముందు బాగా చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థుల్లో చైతన్యాన్ని నిలిపారు. సన్మానం పొందిన వారిలో మండల రెండవ ర్యాంకు పందిరి శివప్రియ రెడ్డి 579 మార్కులు, మండల మూడవ ర్యాంకు ధార హాసిని 577 మార్కులు, మండల నాల్గవ ర్యాంకు ఉప్పల రేణుక 575 మార్కులు, మండల ఐదవ ర్యాంకు నకిరేకంటి హన్సిక 574 మార్కులు, ఆవుల శివాని 574 మార్కులు, మండల ఆరవ ర్యాంకు తుమ్మల నేహ శ్రీ 573 మార్కులు, మండల ఏడవ ర్యాంకు పెండెం శృతి 572 మార్కులు, మండల ఎనిమిదవ ర్యాంకు పూజా వైష్ణవి మరియు అజయ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, వెంకటేశ్వర్లు, పులిపాటి రాధిక, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మే డేస్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాడుదాం

**- భూక్య పాండు జిల్లా కమిటీ సభ్యులు**



**మఠంపల్లి మే 1 ప్రజా జ్యోతి** గురువారం సిఐటియు,సిపిఎం ఆధ్వర్యంలో మఠంపల్లి మండల కేంద్రంలో వివిధ కార్మికులతో కలిసి మేడను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు సయ్యద్ రన్మియా మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు.మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కే వెంకట్ రెడ్డి,పొడిచెట్టి రాము కె కోటయ్య,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య సైదా నాయక్,మధ్యాహ్నం భోజనం మండల అధ్యక్షురాలు శాంతకుమారి,దేవదానం గురువారెడ్డి లచ్చు నాయక్ మైసయ్యమల్లేష్, కుమారి లారీ యూనియన్ మండల అధ్యక్షులు దగ్గుపాటి మహేష్ లాల విధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**మఠంపల్లి మే 1 ప్రజా జ్యోతి**
మఠంపల్లి మండలం రఘునాధపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 35 మందికి 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంతేకాకుండా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలను రఘునాధపాలెం విద్యార్థులే సాధించారు.ప్రథమ,ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థులు షేక్ మైసూర్ బి (541), కొమ్ము జ్యోతిర్మయి (540) లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య మరియు విద్యా కమిటీ చైర్మన్ నాగేంద్రమ్మ, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినుల యొక్క తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు ఊరి గ్రామస్తులు కూడా ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా ఉత్తీర్ణత సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అమ్మ ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**మఠంపల్లి మే 1 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలో అమ్మ ఆటో యూనియన్ ఐఎన్టియుసి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదురు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులంతా వాటి మీద ఉండాలని పార్టీ నుండి ఏ అవసరం ఉన్న కచ్చితంగా ముందుండి కార్మికుల పక్షాన నిలబడతామని వారికి అందాల్సినటువంటి ప్రభుత్వ పొలాలను అందించే విషయంలో వారికే ముందు అవకాశం ఉంటుందని తెలియజేశారు. వారితో పాటుగా మహేష్ గౌడ్ ల్,ఏసు మల్ల రాములు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన గోపయ్య ఆటో యూనియన్ అధ్యక్షులు తవ్విడ బోయిన జోసు గోపి ఆటో రిక్షా కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## నాటి అమరుల త్యాగాల ఫలితమే... నేటి మేడే ఉత్సవాలు



**చండూరు మే 1(ప్రజా జ్యోతి):**గురువారం మేడే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. చండూరు మండల కేంద్రంలో హమాలి వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ, సిఐటియు, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడేను ఘనంగా నిర్వహించారు. చండూరు మండల కేంద్రతో పాటు వివిధ గ్రామాలలో శ్రామికులు ర్యాలీలు నిర్వహించి జెండాలు ఎగరవేసి కార్మికుల ఐక్యత చాటుకున్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన - ఇరిగి రామన్న



**చండూరు మే 1 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన సిలువేరు పెద్దమ్మ ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ చండూర్ మున్సిపాలిటీ కో కన్వీనర్ ఇర్గి రామన్న మృతురాలి కుటుంబానికి క్వీటల్ బియ్యం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇర్గి రామన్న వారి తో పాటు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మేడే వేడుకలు



**బొమ్మలరామారం మే 1( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని గుడి భావి చౌరస్తా లో మే డే సందర్భంగా శ్రీ తిరుమలనాథ స్వామి పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బొర్ర వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో కార్మిక భవనం ఏర్పాటు చేయడం కొరకు ప్రభుత్వం చొరవ చూపాలని ఇదే విషయంపై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి త్వరలోనే వినతి పత్రం ఇస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాల్లో యూనియన్ సభ్యులను అర్హులైన వారికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

**- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.సబిత పిలుపు**

**- హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ శిరీషా**




**రామన్నపేట మే 1 ప్రజా జ్యోతి** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చట్టాలపై సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్స్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి.సబితా, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఎస్.సిరీషాలు పాల్గొని మాట్లాడుతూ శ్రమయే సమాజానికి మూలమని కార్మికులకు సరైన సౌకర్యాలు అందించే విధంగా యజమాన్యం చూడాలని, కార్మికులు 1886లో పోరాడి సాధించుకున్న హక్కులను వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం కాకపోతే మండల లీగల్ సర్వీస్ కామిటి జోక్యం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదయ్య, లీగలైడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి, బి.అశోక్ కుమార్, బి.డేవిడ్, దినేష్ కుమార్, ఎన్.స్వామి, దంతూరి సత్తయ్య, రమేష్, గడ్డం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, కోర్టు పోలీసు సిబ్బంది, భవన నిర్మాణ గ్రామపంచాయతీ, ఇతర కార్మికులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగఫలమే"మేడే"

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు**

**పెన్ పహాడ్ మండలం మే 1 (ప్రజా జ్యోతి):** మేడే సందర్భంగా మండల పరిధిలోని దూపహడ్, దోసపహడ్, అన్నారం లింగాల, పెన్పహాడ్ న్యూ బంజారా,తండా చీదేళ్ళ, గాజుల మల్కాపురం గ్రామాలలో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయడం జరిగినదిని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం "మేడే" సూచిక హక్కుల కోసం నినాదించిన మహా జ్వాల గటం 139 ఏళ్ల క్రిందట కార్మికులు సాగించిన విరోచన పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి ఆ స్ఫూర్తి ప్రపంచ దేశాలతో కార్మిక వర్గం సంగటితమైతే తమ హక్కులు సాధించుకోవచ్చునని నమ్మకంతో ముందుకు కదిలారు అనేక చట్టాలు రూపొందించగలిగారు అటువంటి గొప్ప చరిత్ర కలిగిన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటారు. కార్మిక సంఘాల నిర్మాణం అణగదొక్కబడిన కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం చైతన్యవంతంగా పోరాటాలు జరపడానికి వీలుగా కార్మిక సంఘాలు నిర్మాణానికి పూనుకొన్నది చారిత్రకమైన మేడే1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి లక్ష సాధనకు శ్రామిక వర్గ ఐక్యత కీలకము మేడే రగిలించిన పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని అమరులు ఆశల అడుగుజాడలో కార్మిక వర్గం కదం తొక్కాలి మేడే గతించిన చరిత్ర కాదు గర్జిస్తున్న కార్మికుల జన చరిత్ర అని నినాదించాలి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడి వరదలుగా ఏరులై పారుతున్న రక్తాన్ని నుండి పుట్టినది ఎర్రజెండా కార్మికులు తమ పోరాటాలు ద్వారా హక్కులను సాధించుకున్నారని అన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన "మేడే" ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రణపంగి కృష్ణ చినపంగి నరసయ్య మడ్డి అంజిబాబు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి కొండమిది రాములు





శ్రీకాంత్ కొండేటి రాములు ధనియాకుల శ్రీనివాస్ ఐయిత గాని సత్యం మాతంగి వెంకన్న వెన్న వెంకట్ రెడ్డి ఇంద్రపల్లి తిరపయ్య బొల్లంబిక్షం గుడుపూరి వీరయ్య చిన్నపంగి లచ్చయ్య బుచ్చి రాములు కొండేటి కృష్ణ బొంగరాల సోములు వలపట్ల బుచ్చిబాబు గోగుల సొమ్ములు వనపట్ల రమణమ్మ గుంజ సుశీల బాదేమట్టయ్య తురక వెంకటేశం రనపంగి మట్టమ్మ గోగుల వెంకటమ్మ బోలమల్ల రాధ గోగుల పూజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ ఏర్పాటుతో పేద ముస్లిం ప్రజలకు న్యాయం.. రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి

**బొమ్మలరామారం మే 1 (ప్రజా జ్యోతి )** ఒకక్స్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్ 2024-2025 బిల్ పేద ముస్లిం ప్రజల శ్రేయస్సు కొరకేనని యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సెంట్రల్ వర్క్ బోర్డ్ కౌన్సిల్లో అయిదుగురు సభ్యులు ఉంటారని ఇంతకుముందుకు ఐదుగురు ముస్లిం సభ్యులే ఉండే వారిని కానీ ఇప్పుడు ఇద్దరు ఇతర మతాలకు చెందిన వారు ఉంటారని అన్నారు. వర్ఫ్బ బోర్డ్ కేవలం ముస్లిం ప్రాపర్టీస్ నే కాదు ఇతర మతాల ప్రాపర్టీస్ ని కూడా లాగేసుకుంటుంది కాబట్టి దీంట్లో ఇతర మతాల వాళ్ళు కూడా ఉంటారు అని అన్నారు. కాంగ్రెస్ ఎమ్ఐ ఏం తృణంలో కాంగ్రెస్ గతంలో ఎంఐఎం వాళ్లకు అనుకూలంగా 1947 నుంచి 2013 వరకు తీసుకొచ్చిన చట్టాలు కేవలం వాళ్ళ పబ్బం గడుపుకోవడానికి తప్ప పేద ముస్లిం ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్, వక్స్ బోర్డ్ కన్వీనర్ ఫకీర్ రాజేందర్ రెడ్డి, మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి రవిశంకర్, గుండ్ల గోపాల్,



సాయికుమార్, నరసింహారెడ్డి, భాస్కర్, బాలరాజు, డాక్టర్ పాండు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# మే డే ఉత్సవాలు

**రామన్నపేట మే 01 ప్రజా జ్యోతి.** సిపిఐ,ఏఐటీయుసి ఆధ్వర్యంలో రామన్నపేట , కొమ్మాయిగూడెంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. 139వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె నర్సింహ్మ తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేపట్టిన నిరవధిక ఆందోళనకు గాను తమ డిమాండ్లు అయినటువంటి రోజు 16 గంటలు పనిని రద్దు చేసి తమ ఆరోగ్యాలను కాపాడాలని 8గంటలకు కుదించాలని, వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాలని, సంవత్సరానికి ఒకసారి భోనస్ ఇవ్వాలనే డిమాండ్ల తో చేపట్టిన నిరవధిక సమ్మె, ఆందోళనలకు గాను నాటి యాజమాన్యం కార్మికుల పై కాల్పులు జరిపితే కొందరు కార్మికులు చనిపోవడం జరిగిందని, ఆ సంఘటనతో కార్మికులంతా ఏకమై ఉవ్వెత్తున ఉద్యమాన్ని ఉధృతం చేసారని ఆ క్రమంలో తమకు ఒక జెండా ఉండాలని కార్మికుల రక్తతర్పణంలో ముంచిన జెండా ఎర్రజెండాగా మారిందని, నాటినుండి నేటి వరకు ఏఐటీయుసి అనుబంధంగా అనేక కార్మిక ,కర్షక, లారీ,ట్రాక్టర్ హమాలీ, తాపీ మేస్త్రీ, పేయింట్ వర్కర్స్, గన్ను దెబ్బ లాంటి అనేక సంఘాలు ఏర్పడి కార్మికుల పక్షాన పోరాడుతోందని మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై కార్పోరేట్ లకు అనుకూలంగా చేసిన 4లేబర్ కోడ్ లను విరమించుకునేలా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని కార్మికుల కు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి నర్సింహ్మ జెండా ఆవిష్కరణ జేసారు, ఏఐటీయుసి అనుబంధ సంఘాలైన హమాలీ సంఘం తరుపున గొరిగె నర్సింహ్మ జెండా ఆవిష్కరణ చేసారు, తాపీ మేస్త్రీ సంఘం తరుపున పర్సా సుదర్శన్ కొబ్బరికాయ కొట్టగా, కందుకూరి దుర్యోదన్ జెండా ఆవిష్కరణ చేసారు, కొమ్మాయిగూడెంలో లారీ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ యూనియన్ తరుపున బత్తుల సత్తయ్య కొబ్బరికాయ కొట్టగా యూనియన్ అధ్యక్షులు గొప్ప గోని అశోక్ జెండా ఆవిష్కరణ చేశారు కొమ్మాయిగూడెం ట్రాక్టర్ యూనియన్ తరపున గోపగోని భాస్కర్ కొబ్బరికాయ కొట్టగా అధ్యక్షులు ఆకటి శ్రీను జెండా ఆవిష్కరణ చేశారని. పెయింట్స్ వర్కర్స్ యూనియన్ తరపున తెల్ల శేఖర్ జెండా ఆవిష్కరణ చేశారని తెలియజేశారు. ఇంకా ఈ మేడే ఉత్సవాలలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, భగవంత, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు బతుల సత్తయ్య, శివరాత్రి సమ్మయ్య, నాయకులు నగునూరి యాదయ్య, మల్లేశం, దండుగుల సమ్మయ్య ,చారి, గాలయ్య, ఎర్ర బిక్షపతి, కళ్లెం యాదగిరి, రామచంద్రం, జగన్నాథం, తెల్ల ప్రసాద్, శంకరయ్య, కళ్లెం జగదీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

